# సహజీవనం

గడ్డి పువ్వుల నడుమ సంపంగి పువ్వులా, తారల మధ్యన జాబిలిలా, వృద్ధుల నడుమ నవయవ్వనవతిలా, భవంతుల నడుమ భవనం.

భోగభాగ్యాలకు ప్రతిరూపంగా భాసిల్లుతున్న ఆ భవనం రాజశేఖరం గారిది. ఇంటిముందు రకరకాల పూలచెట్లతో ఆకర్షణీయంగా వుండే తోట, అయిదారు కొబ్బరిచెట్లు. ఓవర్‌హెడ్ టాంకు నుంచి గొట్టాలద్వారా చెట్లన్నిటికీ నీటి సదుపాయం, ఆ చెట్ల బాగోగులు చూసేందుకు ఓ నౌకరు.

అవసరాలు కూడా తృప్తికరంగా తీర్చుకోలేక భారంగా బ్రతుకు లీడుస్తున్న మధ్యతరగతి కుటుంబాల మధ్యన అవసరం లేనంత డబ్బుతో, సకల సౌకర్యాలున్న అందమైన భవనంతో హాయిగా జీవనయాత్ర కొనసాగిస్తున్నారు రాజశేఖరంగారు.

రాజశేఖరం గారికి చదువు వున్నది. సంస్కారం వున్నది. సంపదా వున్నది. వ్యసనాల్లేవు, వ్యామోహాల్లేవు.

ఆయనకు ఏ.సి. రూములున్నై. ఏ.సి. కార్లూ వున్నై. వీటన్నిటితోపాటు పిసినారనే అపవాదూ వున్నది.

రాజశేఖరం గారికి ఇద్దరు కొడుకులు, ఓ కూతురు. ఇంట్లో పిల్లలెవరైనా ఎప్పుడేది కోరుకుంటే అది పొందగలిగే ఏర్పాట్లు జరిగిపోతయ్. ఎవరు ఎక్కడికి వెళ్లాలన్నా రెండు కార్లు ఎప్పుడూ సిద్ధంగా వుంటై. అవి కాక మరో స్కూటరుకూడా కొన్నా రీమధ్యన కూతురి కోరికమీదట.

కష్టం అంటే ఏమిటో, ఆకలి అంటే ఎలా వుంటుందో తెలియకుండా పేదరికం అనే పేరొకటి వుందనికూడా ఎరగనట్లు పెరిగిన ఇల్లలు, వారికే లోటు రాకూడదని కోరుకునే రాజశేఖరంగారు, పనిమనిషి పార్వతి పదిరూపాయలు ఎక్కువ ఇప్పించమని ప్రాధేయపడితే ససేమిరా అంటూ కష్టంగా వుంటే పని మానుకోమన్నారే తప్ప పావలాకూడా ఎక్కువ యివ్వటం జరగలేదు. ఉక్రోషం పట్టలేని పార్వతి తను పనిచేసే పదిళ్ళలోనూ రాజశేఖరం గారి పిసినారితనాన్ని ఏవగించుకుంటూ మాట్లాడింది.

“డబ్బుండగానే సరిపోద్దా. బుద్ధుండాలి. మా మొగాడు సరీగా డబ్బీటంలేదు. సంటోడు పాల కేడుస్తుండడు. ఓ పది రూపాయలు ఎక్కువిప్పించండయ్యా ఈ నెల నుంచి అంటే ఈను పొమ్మండు గాని మరోమాటే లేదు. వుంది కావాల్సినంత. ఏంజేసుకోను. నాబోటి దానికో పదిత్తే ఆయనకున్న లచ్చలన్నీకరిగిపోతయ్యా” పదిరోజుల దాకా ఆయనగారి కాపీనాన్ని ఇలా రకరకాలుగా చెప్పి ఉపశమనం పొందుతున్నదా పనిమనిషి.

“అయినా అలాంటివారు ఏమీ పెట్టక పోయినా, ఏమీ ఇవ్వక పోయినా అణిగిమణిగే వుంటార్లే మీరు. మీమిడిసిపాటంతా మాలాటి వాళ్ళ దగ్గరే. ఉన్నవాళ్ళ యింట్లో పనిచెయటమంటేనే గొప్పమీకు

ఉన్నమ్మ ఏమన్నా, నోరెత్తకుండా బండెడు చాకిరీ చేస్తారు. ఏపూటన్నా ఒక్క గిన్నె ఎక్కువ పడితే చాలు, మా మీద విరుచుకు పడతారు. మీకు అంతే కావాల్లే" భాష ఏదైనా దాదాపు అందరూ ఇదే భావాన్ని వ్యక్తంచేసి పార్వతిని దెప్పిపొడిచే అవకాశం సద్వినియోగం చేసుకున్నందుకు సంబరపడిపోయారు.

పాలపేకెట్లు తెచ్చియిచ్చే రాముడు ప్రతి రోజూ ఏదోరకంగా రాజశేఖరంగార్నీ, ఆయనగారి పిసినారితనాన్నీ హేళనగా చెప్తునే వుంటాడు ఆ ఇంట, ఈ ఇంట.

వాడిచేత అడిగి మరీ చెప్పించుకుని నవ్వుకునే ఇరుగుపొరుగు కూడా లేకపోలేదు.

"అంత ఆస్తి మూలుగుతున్నది ఏం లాభం అర్ధ రూపాయి చిల్లర డబ్బుల దగ్గరకూడా పట్టు విడుపు లేదు మహానుభావుడికి. ఏం చేసుకుంటాడో మరి ఆ డబ్బంతా" విసుక్కుంటుంటాడు గ్యాస్ తెచ్చే దానయ్య.

పాలు తెచ్చే రాముడుగాని, కూరగాయ లమ్మేవారు గాని, మరింకెవరయినా సరే ఏ ఇంటిలో నయినా ఓ పదిపైసలు ఎక్కువ అడిగితే చాలు "మా దగ్గర పీడించయినా సరే పది పైసలు ఎక్కువే రాబడతారు గాని మీకు చేతనయితే అదిగో ఆ రాజశేఖరం గారి దగ్గర ఒక్క అయిదు పైసలు ఎక్కువ అడిగి తీసుకోండి చూద్దాం" అంటూ సవాలు చేస్తారు.

అమ్మా మీరు ఇస్తేఇవ్వండి. లేకపోతే లేదు. ఆయన్తోఎందుకు

వంతు పెడ్తారు. ఆయన్ని అడగటం కంటె ఓ పావలా పోయిందను కుంటే మంచిది." అంటూ నిరసన వ్యక్తం చేస్తారు. వ్యంగ్యంగా మాట్లాడతారు.

ఇలా ఇలా అటు పనివారు గానీ, ఇటు ఇరుగు పొరుగు గానీ రాజశేఖరం గారి లోభితనాన్ని గురించి రకరకాలుగా, హేళనగా, ఏవగింపుగా చెప్పుకుంటూ వుంటారు.

ఇలాంటి సంభాషణలన్నీ రాజశేఖరం గారి చెవిన పడకపో లేదు. అయినా ఆయన ఇలాంటి మాటల్ని ఖాతరు చెయ్యలేదు. కాని విచిత్రం ఏమిటంటే ఒక్క యీ పిసినారితనం విషయంలో తప్ప ఇక ఏ విషయంలోనూ ఆయన్ని ఎవరూ ఏ రకంగానూ అసహ్యించు కోరు. అందరూ ఆయన్తో మామూలుగానే మాట్లాడుతుంటారు. రాజ కీయాల గురించి, సినిమాల గురించి, పెరుగుతున్న ధరల గురించి మాట్లాడుతూ కాలక్షేపం చేస్తుంటారు. ఆయనకు ఎవర్తోనూ మన స్పర్థలు లేవు. ఎప్పుడూ ఎవర్నీ ఓ మాట అని ఎరగరు పాపం రాజ శేఖరం గారు.

అలా పిసినారిగా పేరుపడిన రాజశేఖరం గారు హఠాత్తుగా అపర దానకర్ణుడయి పోయాడు. అడిగినవాళ్ళకి అడిగినంత అడగని వారికి చేతికి వచ్చినంత యివ్వడం మొదలెట్టాడు, పనిమనిషి పార్వ తికి ఇచ్చే ఇరవై రూపాయలు ఒక్కసారిగా అరవైకి పెరిగిపోయింది. పాలకుర్రాడికి ప్రతినెలా లెక్క చూసి ఇరవై నాలుగు రూపాయల అరవై పైసలిచ్చే రాజశేఖరం గారిప్పుడు వాడి చేతిలో నాలుగు పది కాగితాలు పడేసి 'పద' మంటున్నాడు. గ్యాస్ తెచ్చే దానయ్య కో పదినోటు ఇచ్చేస్తున్నాడు. పావలా చిల్లర అడిగి మరీ వెనక్కు తీసు

కునే మనిషి ఇలా మారటం ఆశ్చర్యం అనిపించి తెరచిన నోరు మూయకుండానే బయటకు వెళ్తున్నాడు దానయ్య.

ఎప్పుడయినా ఇంటిముందు కాయగూరలు కానీ, పండ్లు గానీ కొనవలసి వస్తే వాళ్ళు అడిగినంత చేతిలో పడేసి కొనేస్తున్నారు రాజశేఖరం గారి ఇంట్లోవాళ్ళు.

పైసా పైసా గీచిగీచి బేరంచేసే రాజశేఖరంగారు ఇలా మారిపోవడం ఇరుగు పొరుగు వారందరికి ఆశ్చర్యాన్ని కలుగజేసింది.

"చచ్చేముందు తెలివి వస్తుందన్నట్లు, ఈయనకు్కూడాఏదన్నా మూడిందేమో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టేస్తున్నాడు" అంటూ వెటకారంగా మాట్లాడేరు.

"డబున్న మారాజు ఏ అవతారం అయినా యెత్తుతాడు. ఎంతయినా ఖర్చు చేస్తాడు. ఆయనకేం" అంటూ మాటలు మార్చేశారు బ్రతక నేర్చిన వారు.

పనిమనిషి పార్వతికి ఇప్పుడు నిద్ర లేచింది మొదలు రాజశేఖరం గార్ని కీర్తించటమే పని. ఏ ఇంట్లో పనిచేస్తున్నా ఆయన నామస్మరణ మాత్రం మానదు. "చేసినా అటువంటి మారాజుల ఇళ్లు నాలుగు సాలవా. ఎందు కిలాంటి దరిద్రపు కొంపలు" అంటూ అసహ్యించుకోకపోలేదు పార్వతి.

అదేపనిగా రాజశేఖరంగార్ని ఆడిపోసుకునే రాముడు ఇప్పుడు పల్లెత్తుమాట అనకపోగా ఎవరైనా ఓ పావలా చిల్లర తిరిగివ్వమంటే అసహ్యంగా చూస్తున్నాడు వాళ్ళని.

ఇళ్ళ ముందు కూరలు, పండ్లు అమ్ముకునే వారంతా రాజ

శేఖరం గారు కొంటే బాగుం డనుకుంటూ అక్కడక్కటే పదిసార్లు తారట్లాడుతున్నారు. "అయ్యగారికి ఒక్కరికి అమ్ముకుంటే చాలు. ఎందుకు పనికిమాలిన బేరాలు" అనుకుంటున్నారు.

కొద్ది కాలానికే పరిస్థితులన్నీ మారిపోయినై. అక్కడ వుండే అయిదారుగురు పనిమనుషుల్నీ రాజశేఖరంగారు ఇంట్లో పనికి పెట్టుకున్నారు. వాళ్ళకి మిగిలిన ఇళ్ళలో పనంటే లెక్కలేదు అందరూ అగ్రస్థానం రాజశేఖరంగారికి ఇచ్చేస్తున్నారు పైగా వాళ్ళు అడిగినంతా ఇస్తేనే ఎవ రింట్లోనయినా పనికి ఒప్పుకుంటున్నారు. పాల పాకెట్లు అందించటానికి తన జీతం పెంచేశాడు రాముడు.

ఇంటి ముందుకు వచ్చివ బండ్లలో ఏవైనా కొనాలనుకుంటే "ఇప్పుడే ఆ అయ్యగారింట్లో ఇచ్చాను. ఆ ధరకి కొంటే కొనండిలేక పోతే లేదు" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు వర్తకులు.

ఈ పరిస్థితి అంతా తలయాపసగా తయారయింది అక్కడి అక్కడివారికి. నిన్నమొన్నటి వరకు రాజశేఖరం గారి లోభితనాన్ని దెప్పిపొడిచిన వారందరికి ఇప్పుడాయన విచ్చలవిడిగా డబ్బు కర్చు పెట్టటం వాళ్ళకే ప్రమాదం అయింది. ఈ సమస్య నుండి ఎలా బయటపడాలో అర్థం కాక తలకాయలు పట్టుకూర్చుంటున్నారంతా

చివరికి ఓ పదిమందికలసి ఓ నిర్ణయానికి వచ్చారు. అందరూ కలసి రాజశేఖరం గారి ఇంటికి వెళ్ళారు.

ముందుగానే ఊహించిన విషయం కాబట్టి వారందరి రాక రాజశేఖరంగార్ని ఆశ్చర్యపరచలేదు. చిరునవ్వుతో అందర్నీ పలకరించా డాయన.

"పెద్ద లందరూ ఒక్కసారే వచ్చారు.... విశేషం ఏమిటో" అన్నారు వారిని అట్టే ఇబ్బంది పెట్టటం ఇష్టం లేక.

విషయం ఎలా మొదలు పెట్టాలో అర్థం కాక ఒకరి మొహా లొకరు చూసుకున్నా రందరూ.

"ఏం లేద్సార్ ఈమధ్య మన లొకాలిటీలో .. లైఫ్ కొంచెం కాస్ట్లీగా తయారయిందనిపిస్తూంది" సిగ్గుపడుతూ అన్నాడొక వ్యక్తి.

"ఎందు కంటారూ" తెలీనట్లు అడిగారు రాజశేఖరంగారు.

"మొన్న మొన్నటి వరకూ చాలా నార్మల్‌గా వుండే ధరలు ఒక్కసారిగా పెరిగిపోయినై. పనిమనుషులు దొరకటమే కష్టమైపో యింది" వాపోయాడు మరో మనిషి.

"వెధవది పాలపేకెట్లు తెచ్చే కుర్రవెధవ పదిపైసలు పడేస్తే పరిగెత్తుకుంటూ వెళ్ళి పేకెట్ తెచ్చి ఇచ్చేవాడు. అలాంటిది ఆవెధవ ఇప్పుడు పేకెట్‌కు పావలా ఇస్తేనే తెస్తానంటూ మొరాయిస్తున్నాడు. వెధవ" అంటూ తన ఊతపదాన్ని పదేపదే ఉపయోగిస్తూ అక్కసు వెళ్ళబోసుకున్నాడు ఓ పెద్దమనిషి.

"ఎవర్ని కదిలించినా అయ్యగారు ఇస్తున్నారు. కదా, మీ రెందు కివ్వరు అని ఒకటే ప్రశ్న" లౌక్యంగా అన్నాడు మరొకతను

"అయ్యగా రంటే" ఆశ్చర్యం వ్యక్తపరిచారు రాజశేఖరం గారు.

"అయ్యా ఈ డొంకతిరుగుడు మాటలన్నీ ఎందుకు. మీ రీ మధ్యన పని మనుషులకూ, పాలవాండ్లకూ తమ ఇష్టం వచ్చినట్లు

డబ్బు విసిరిపారేస్తున్నారు. దాంతో వాళ్ళ కళ్ళు నెత్తికెక్కనై. మే మన్నా, మా డబ్బన్నా వాళ్ళకి లెక్కలో లేదు. మీ ఇళ్ళలో పని చేసినా, చేయకపోయినా పూటగడవదనే దిగుల్లేకుండా వాళ్ళని పోషిస్తున్నారు తమరు. ఉన్నవారు కాబట్టి మీకు ఆ శక్తి వుంది. సంతోషమే. మీడబ్బు మీరు కర్చు పెట్టుకుంటున్నారు. అందుకు అభ్యంతరం చెప్పే హక్కు, అధికారం మాకు లేనిమాట నిజమే. కాని మీరలా దయాహృదయంతో వాళ్ళడిగినంతా లెక్క లేకుండా పారేస్తే మాలాంటి వారి పరిస్థితి ఏమిటో కాస్త ఆలోచించండి" అంటూ కుండ బద్దలుకొట్టేడు ఓ వ్యక్తి.

అప్పటివరకూ ప్రసన్నంగా వున్న రాజశేఖరంగారి వదనం గంభీరంగా మారిపోయింది.

గతంలో తనను గురించిన హేళనలు, ఏవగింపులు చెవుల్లో మారుమ్రోగుతున్నయ్.

తనకు తానే నిగ్రహించుకున్నారాయన. తను చెప్పదలుచుకున్న విషయాన్ని సాధ్యమైనంత సౌమ్యంగాచెప్పటం ప్రారంభించారాయన.

"ఇలాంటి రోజు వస్తుందని ముందుగానే ఊహించా న్నేను. అందుకే మీకు చెప్పాల్సిన సమాధానం సిద్ధంగా వుంచుకున్నాను"

"చూడండి .. నాకు లక్షలకొద్దీ ఆస్తి వున్నమాట నిజం. దాని వలన నేను ఏ.సి.రూముల్లో వుంటున్నాను. ఏ.సీ. కారుల్లో తిరుగుతున్నాను. ఖరీదయిన బ్రతుకు గడుపుతున్నాను. అదంతా నావ్యక్తిగత జీవితం. దానివల్ల మరొకరికి నష్టంవుండదు. కాని మీ అందరికీ

నాది కాదని అంగీకరిస్తే సంతోషం." అని చెప్పి రెండు చేతులు జోడించారు రాజశేఖరం గారు.

అప్పటికే వచ్చిన పదితలలు వంగి చాలా సేపయింది. వంగిన తలలు లేపటానికి ఏదో సిగ్గు అడ్డురాగా చెమ్మగిల్లిన కళ్ళతో కృతజ్ఞతగా ఆయనవంక చూసి తప్పు ఒప్పుకున్నారు మౌనంగా.

చెరగని చిరునవ్వుతో చేయి వూపుతూ వీడ్కోలు చెప్పేరు వచ్చినవారికి రాజశేఖరం గారు.

ఆ చేయి అభయహస్తంలా గోచరించింది వారికి.

స్వాతి సపరివార పత్రిక — ది. 13-11-87